నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 12, జూలై 2024 పేజీలు: 04



## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి కాపాడాలి

- సవాయిగూడెం ఫారెస్ట్ శివారులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

➤ వివరాలు 03లో..

# కూలీలతో కలిసి నాటేసిన ఝాన్సీరెడ్డి

➤ వివరాలు 2లో..





## పాలకుర్తి ఎమ్మెల్యేపై ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రే





➤ వివరాలు 02లో..

## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- మంచినీటి కోసం రూ.27.42 కోట్ల పనులకు శంకుస్థాపన
- తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం..
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 11:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని పాలకుర్తి మిగతా 2లో..




# పాలకుర్తి ఎమ్మెల్యేపై ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రే

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్)-జులై 11:**
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబానికి పేద ప్రజలకు సేవ చేయడమే తెలుసు కానీ కుళ్ళు కుతంత్రాలు కుట్రలు తెలియవు అని  అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదిలి తన సొంత నియోజకవర్గం ప్రజలకు సేవ చేయా లనే సంకల్పంతో రాజకీయాలకు వచ్చారే తప్ప మరి ఏమి ఆశించి కాదు. అని తొర్రూరు కాంగ్రెస్ యూత్ నాయ కులు మహంకాళి అశోక్ మరియు కలువకొలను దినేష్ రాజ్ అన్నారు గురువారం పాలకుర్తి ఎమ్మెల్యేపై వస్తున్న వార్తలపై దినేష్ రాజ్, అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు పాలకుర్తిలో అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి ప్రజా ఆదరణను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక  పాలకుర్తి ఎమ్మెల్యే పేరు కాంగ్రెస్ పార్టీని బధానం చెయ్యాలని కొంతమంది తో పాలకుర్తి ఎమ్మెల్యే పై మరియు వారి సిబ్బందిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేపిస్తున్నారని వారు అన్నారు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ఈ తప్పుడు ప్రచారలను ప్రజలు  నమ్మరన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేపించడం ప్రతిపక్షాలు మానుకోవా లన్నారు. ఇది ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రే అన్నారు. ఈ అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మహం కాళి అశోక్ కలువకొలను దినేష్ రాజు అన్నారు.



# జనాభా నియంత్రణపై జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ విద్యార్థుల ర్యాలీ..

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్  జూలై 11:**
అచ్చంపేట పట్టణంలోని ఉన్నటువంటి జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాల మరియు గీతాంజలి  పాఠశాల విద్యార్థులు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని  అచ్చంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ జనాభా నియంత్రణ గురించి ముగ్గురు వద్దు ఇద్దరే ముద్దు అదేవిధంగా చిన్న కుటుంబం చింతలేని కుటుంబం  అంటూ ప్లే కార్డ్స్ చూయిస్తూ  అచ్చంపేట ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఎడమ హేలరాజు ఇన్చార్జి రమేష్ చానా మోరా గౌస్ పాషా వినోద్ కుమార్ నరేష్ ప్రసాద్ మహేష్ అంజి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి..)
ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీలోని ప్రతి ఇంటింటికి మంచినీరు అందించేందుకు రూ.27.42 కోట్ల నిధులతో మూడు వాటర్ ట్యాంకులు నిర్మించేందుకు 900 కేఎల్ (కిలోమీటర్స్) అమృత్ మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గత ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ లోని ప్రతి ఇంటింటికి మంచినీరు అందించేందుకు రూ.27 కోట్ల 42 లక్షల నిధులతో మూడు భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసేందుకు పనులకు



శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలోని వరంగల్- ఖమ్మం హైవే రోడ్డుకు 333 ఇరువైపులా రోడ్డు వెడల్పు చేసి డ్రైనేజ్ కాలువల నిర్మాణం కోసం సుమారు రూ.8 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కృషితో నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. రాబోయే రోజుల్లో తొర్రూరు పట్టణ రూపు రేఖలు మారుస్తానన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్,మున్సిపాలిటీ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్,నర్కూటి గజానంద్, కొలుపుల శంకర్,దొంగరి శంకర్,బిజ్జాల మాధవి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కూలీలతో కలిసి నాటేసిన ఝాన్సీ రెడ్డి..



**రాయపర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 11:**
ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఎప్పుడు ముందే ఉంటారు..అధికారిక కార్యక్ర మాల్లో బిజీగా ఉన్న సామాన్యులతో కలిసిపోతారు. తాజాగా రాయపర్తి మండలం, మైలారం గ్రామంలో మహిళ కూలీలతో కలిసి నాటు వేసి కూలీలను ఉత్సాహపరి చారు. అనంతరం సాగు సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. కరెంట్, ఎరువులు సకాలంలో అందుతున్నాయా అని అరా తీశారు. ఝాన్సీ రెడ్డి పొలంలో దిగి వరి నాట్లు వేసి ముచ్చటించి పనితనానికి మహిళ కూలీలు మూర్చిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని,త్వరలోనే రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.



# పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలి

**మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 11:** జిహెచ్ఎంసి కమిషనర్, హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలి ని, మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ అంశాలపై చర్చించిన, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గంలో పాటు 150వ మోండా డివిజన్ లలో పెండింగ్ లో ఉన్న పనులను, మరియు మంజూరైన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి పరులను త్వరగా పూర్తిచేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఉప ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీ గణేశుని ఆమ్రపాలి శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటి కాపాడాలి

**-సవాయిగూడెం ఫారెస్ట్ శివారులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



భవిష్యత్తు తరాలకు పర్యావరణ పరిరక్షణ కల్పించడమే ధ్యేయంగా మొక్కలు నాటి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం శివారులోని ఫారెస్ట్ భూమిలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెప్తాను పెంచడం ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని, వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండుగ రోజులలో తమ ఇండ్ల వద్ద పొలాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు వారం వారం మొక్కల సంరక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతిని మనం కాపాడితే మనలని మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, మునిసిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, గ్రామ ప్రత్యేక అధికారి నితీష్, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుక్కుల పంపిణీ

**ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, జంపన ప్రతాప్‌లతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 11:** బోయిన్‌పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలంగాణ ప్రగతి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి లు పాల్గొని, విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి వెళ్లి చదువుతోపాటు, ఆట పోటీల్లో కూడా రాణించాలని, జనరల్ నాలెడ్జ్ మీద




అవగాహన పెంచుకోవాలి, మీ తల్లిదండ్రులకు, ఈ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల గురువులు కూడా కూడా విద్యార్థులకు మంచి విద్యాబోధన, సమాజం పట్ల అవగాహన కల్పించి విద్యార్థులందరినీ మంచి ప్రయోజకులు చేసి సమాజానికి అందివ్వాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్న



ప్రభుత్వ పాఠశాలన్నింటిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, వారి, మారుతి గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, క్రాంతి ముదిరాజ్, సయ్యద్, రియాజ్ ఉద్దిన్, సదా, ఓం ప్రకాష్, అమీర్, శిశుపల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎలాంటి పక్షపాతం లేకుండా పోలీస్ వ్యవస్థ పని చేయాలి

**నూతన 3 పోలీస్ చట్టాలను ప్రకడ్బందీగా అమలు చేయాలి**

**కారానా ఏసిపి, వివిధ ఇన్స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 11:** నూతనంగా వచ్చిన మూడు పోలీస్ చట్టాలను పగడ్బందీగా అమలు చేసి, శాంతి భద్రతలను కాపాడాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అధికారులకు తెలిపారు. గురువారం నాడు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై, వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...



ఎటువంటి పక్షపాతం లేకుండా పోలీస్ వ్యవస్థ పని చేయాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. కారా‰నా ఏసిపి రమేష్, కారా‰నా ఇన్స్పెక్టర్ రామకృష్ణ, తిరుమలగిరి ఇన్స్పెక్టర్ నాగరాజు, బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడారు.



## పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన జంజీరాలవిజయ్ కుమార్‌కు మిత్రులసన్మానం...

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ ) జులై : 11**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శిగా జంజీరాల విజయ్ కుమార్ ను ఎన్నుకోవడం పై వారి మిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గంజి టెంట్ హౌస్ లో విజయ్ కుమార్ ను శాలువా పూలదండతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో మిత్రులు సిహెచ్ సత్యనారాయణ. సారా కృష్ణ. బాపూజీ. వెంకటేశం. శ్రీకాంత్. అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

**జర్నలిస్ట్ లకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**

**వై.ఆర్ టి వి చైర్మన్ రంజిత్ దీక్షకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు**

**ఫోకస్ న్యూస్, కారా□నా కంటోన్మెంట్ జూలై 11:** ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, వై.ఆర్ టి వి చైర్మన్ రంజిత్ చేస్తున్న దీక్షకు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నేతలు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ యొక్క దీక్ష కార్యక్రమానికి డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్, రాజీవ్ సాగర్, అనిల్ కురుమచలం లు దీక్షలో కూర్చొని, రంజిత్ కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర డిజిపి సదురు వ్యక్తితో క్షమాపణ చెప్పించాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని, అక్రమ కేసులు




ఎత్తివేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ ప్రకటన చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్ట్ లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రంజిత్ చేస్తున్న దీక్షను నేతలు విరిగింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు నాగరాజు యాదవ్, జంగయ్య, నాగేందర్, రమేష్, పాల్గొన్నారు.

# ఉద్యాన సమాజ అభివృద్ధికై విద్యార్థులు నడుం కట్టాలి

## తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ బి.నీరజ ప్రభాకర్





**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**
ఆధునిక ఉద్యాన పరిజ్ఞానంపై శిక్షణ పొందిన ఉద్యాన విద్యార్థులు ఉద్యాన సమాజ రైతాంగ అభివృద్ధికి నడుం బిగించాలని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ బి.నీరజ ప్రభాకర్ అన్నారు. మోజర్లలోని ఉద్యాన కళాశాలలో జరిగిన 15వ, కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కళాశాల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో ఒడిదుడుకులు సహజమైనవని వాటిని తట్టుకుని నిలబడినప్పుడే విద్యార్థులు విజయానికి చేరువ అవుతారని అన్నారు. మంచి వ్యక్తిత్వం, కష్టపడే అలవాటు, విజయానికి దగ్గర చేరుస్తాయని, మానవత్వం, మంచితనం టీంలో పనిచేసే లక్షణాలతో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి అమృత్ కాల్ మొదలవుతుందని, అప్పటికి దేశ ఉద్యాన ఉత్పత్తులు 777 మిలియన్ టన్నుల మోతాదు మేర అవుతుందని, అయితే ప్రస్తుతం 350 లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే ఉందని, ఇందుకు ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉద్యాన నిపుణుల ముందున్న అతి పెద్ద సవాల్ అని ఆమె తెలిపారు. ఉద్యాన పంటల సాగులో ఒక్క రూపాయి పెట్టుబడి పెడితే మూడు రూపాయల లాభం ఉంటుందని రైతులు, చదువుకున్న యువత ఉద్యాన పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. తక్కువ ఉత్పత్తులలో ఎక్కువ విలువలు కలిగిన ఉత్పత్తులు ఉండడం వల్ల ఉద్యాన అంకుర పరిశ్రమలకు మేలైన భవిష్యత్తు ఉందని, ఉద్యాన విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం అంకుర పరిశ్రమలకు ఆర్థిక, సాంకేతిక తోడ్పాటునిస్తుందన్నారు.
ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
15వ ఉద్యాన కళాశాల వార్షికోత్సవ ఉత్సవాలలో విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అమ్మ, అవని, నేల తల్లి అని ప్రదర్శించిన గ్రూప్ సాంగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరపు ఉద్యాన కళాశాల వార్షిక ప్రగతిని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య నివేదించారు. కార్యక్రమంలో ఆఫీసర్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్ బి. రాజశేఖర్, ఓఎఎం డాక్టర్. శహనాజ్, డాక్టర్. ఆర్. పూర్ణిమ మిశ్రా, డాక్టర్ జె. శ్రీనివాస్, డాక్టర్ పి. గౌతమి, డాక్టర్ జి. విద్య, చంద్రశేఖర్, బేబీ రాణి, నాన్ టీచింగ్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాఫ్, 270 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్మల జగ్గరెడ్డిని సన్మానించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్)**
**జూలై : 11**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురువారం నాడు బషీర్ బాగ్ తెలంగాణ ఇండస్ట్రియల్ భవన్ లో %ు+××జ% చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి శ్రీ నిర్మలా జగ్గారెడ్డి నిహసదాశివ పేటవ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ వారి మిత్రులు హైదరాబాద్ సన్మాన కార్యక్రమం అనంతరం నిర్మలా జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాపూలదండలతో సన్మా నించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజులలో మరెన్నో ఉన్నత స్థాయి పదవులలో ఉండాలని ఆకాంక్షిస్తు న్నామన్నారు. సన్మానించిన వారిలో తెలంగాణమంజీర రైతు సమైక్య సంఘంహొ రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్, కార్మిక పోరాట సమితి యునియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్ గారు,మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు గంప కృష్ణ . కుమార స్వామి పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జూలై 11**
బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వెలికట్ట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బందు మల్లేష్ కుటుంబ సభ్యులను గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ..... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, గ్రామ కార్యదర్శి వడ్లకొండ కుమార్, నాయకులు బందు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వీరమినేని రమేష్, దీకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆశ్రమ వార్షికోత్సవం, వరుణ యాగం..

## బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహారావు కులకర్ణి



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ ) జూలై : 11**
**సంగారెడ్డి జిల్లా సదాశివపేట ..**
. లోక కళ్యాణార్థం .వర్షాలు కురవాలని సదాశివపేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహారావు కులకర్ణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం లో గురువారం నాడు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి మహా స్వామి వారి దివ్య ఆశీస్సులతో వరుణ యాగం. ఆశ్రమ వార్షికోత్సవ ఉత్సవాలను మాడుగుల సర్వోత్తమ శర్మ సారాధ్యంలో జరిపించారు. ముందుగా ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు. అనంతరం ఆలయ పూజారి శ్రీమతి జి లీలావతి మోహన్ రావు దంపతుల చే వరుణ యాగం పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పాదపూజ అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహారావు కులకర్ణి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చి ఒక నెల రోజులు దగ్గర పడుతున్న వర్షాలు పడలేదని. లోక కళ్యాణార్థం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ పార్వతీ పరమేశ్వరుని గ్రూపు తోఆ వరణుడు కరుణించి వర్షాలు ప సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకొం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ దేశ్పాండే. సత్య నారాయణ కులకర్ణి. రాజేశ్వరరావు. రంగా రావు. సురేష్ కులకర్ణి. దత్తాత్రేయరావు. ఆలయ పూజారులు బి.ఎన్.శంకర్రావు. నారా యణరావు. ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆకుల శివకుమార్. మారేపల్లి చిన్న శివకుమార్. మునిగి మల్లేశం. సుధాకర్. పరమేశ్వర్. సుబ్రహ్మణ్యం. మణికంఠ. బ్రాహ్మణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ణం జ్యోతి. రాధిక జోషి. సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

# జనం గుండెల్లో నిలిచేవారే నిజమైన నాయకులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ప్రజా సేవలో జనానికి అండగా నిలిచిన వారే నిజమైన నాయకులని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ చేసిన గుంధ్రాతి వామన్ గౌడ్ ను సాహితీ కళా వేదిక పక్షాన గురువారం వనపర్తిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించిన వారిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పదికాలాలపాటు జనం మదిలో నిలిచి ఉంటారని అలాంటి వారిలో వామన్ గౌడ్ ఒకరని శంకర్ గౌడ్ అన్నారు. ఆయన తన పదవీ కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజలకు అన్ని వేళల బాసటగా నిలిచారని వివరించారు. కళా వేదిక సభ్యులు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో బైరోజు చంద్ర శేఖర్,కంటే నిరంజనయ్య,రంగయ్య గౌడ్,నాయకంటి నరసింహ శర్మ,గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్,స్వామి,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల అభివృద్ధికి అండగా నిలుస్తా : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వికలాంగుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని వికలాంగుల పునరావాస కేంద్రాల్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ ల తయారీ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసు లేని ప్రతి ఒక్కరూ అంగవైకల్యులేనని అన్నారు. అంగవైకల్యం అనేది శాపం కాదని మంచి మనసు లేని ప్రతి ఒక్క వ్యక్తి అంగవైకల్యుడేనని, అంగవైకల్యం ఉందని ఎవరు కూడా అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి నాయకులు చందర్, సతీష్ పాల్గొన్నారు.

